# Bible Stories for Children to Read and Color

# బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి



46 - ముగ్గురు స్త్రీలు

(The Three Women)

సమర్పించినవారు

బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి

**Bible Stories for Children to Read and Color**

## 46 - ముగ్గురు స్త్రీలు

(The Three Women)



## 46 - ముగ్గురు స్త్రీలు (The Three Women)

*మార్కు 16:1-8*

స్నేహితులైన ముగ్గురు స్త్రీలు, యేసు ఎక్కడ సమాధి చేయబడెనో గమనించినారు. మంచి శుక్రవారమునాడు యేసు చనిపోయెను. ఆ మరుసటి రోజు విశ్రాంతి దినము అనగా ప్రజలు దేవాలయమునకు వెళ్ళు రోజు. వారి జీవితమంతటిలో కూడా ఆ పస్కా విశ్రాంతి దినము ఎంతో విచారకరమైన దినము. ఎందుకనగా వారి ప్రభువు చనిపోయి సమాధిచేయబడెను. వారు సమాధిని చూడ వెళ్ళుచూ ఈ రీతిగామాట్లాడసాగిరి. "మనకొరకు ఆ సమాధి ద్వారమును మూసిన రాయిని ఎవరు పొర్లించును?" వారు ఆ సమాధి దగ్గరకు సమీపించినప్పుడు ఆ రాయి పొర్లించబడి ఉండుటయు మరియు ఒక దేవదూత అక్కడ ఉండుటయు చూచిరి. అప్పుడు ఆ దూత, "మీరు సిలువ వేయబడిన యేసును వెదకుచున్నారని నాకు తెలియును. ఆయన ఇక్కడ లేడు. ఆయన చెప్పిన ప్రకారమే ఆయన లేచియున్నాడు. రండి, ఆయనను ఉంచిన స్థలమును చూడండి. మీరు త్వరగా వెళ్ళి ఈ సంగతిని ఆయన శిష్యులతో చెప్పండి."

ప్రార్థన

ప్రియమైన ప్రభువా! మేమందరము నీబిడ్డలుగా ఉండుటకును నీతో శాశ్వతముగా ఉండుటకు నీవు మాకొరకు మరణించి సమాధిచేయబడి, చనిపోయినవారిలోనుండి తిరిగిలేచితివని నమ్ముచున్నాము. ఆమెన్.

చిన్న బిడ్డలకొరకు కంఠత వాక్యము

యోహాను 1:29

"ఇదిగో లోక పాపమును మోసికొనిపోవు దేవుని గొఱ్ఱెపిల్ల (యేసు)."

# సేవక తేనెటీగ



తేనెతుట్టెలో బానిస ఈగ అన్ని పనులను తానే చేయుచూ తేనెను సేకరించుచూ తుట్టెను కాపాడుచు శుభ్రముగా ఉంచును. ఈ పనిఈగలు తుట్టెను మరియ రాణి ఈగను చాలా జాగ్రత్తగా చూచుకొనును. అవి బ్రతికిన మరియు చనిపోయిన ఈగల విషయంలో కూడా శ్రద్ధ తీసికొనును.

ఈ కథలోని స్త్రీలు కూడా ఈ బానిస ఈగలమాదిరిగానే యేసు సమాధియొద్దకు వెళ్ళి ఆయన దేహమును శుభ్రపరచి సరైన రీతిగా భూస్థాపన చేయుటకు శ్రద్ధ వహించారు. ఆయన బ్రతికిన దినాలలో కూడా ఆ స్త్రీలు ఆయనకు ఆయన శిష్యులకు కూడా నమ్మకముగా పరిచర్య చేసినారు. ఇప్పుడు ఆయన మరణించిన తరువాత కూడా ఆయన గూర్చి శ్రద్ధతీసుకొనుచున్నారు.

# 1 కొరింథీ 15:55-58

55 "ఓ మరణమా! నీ విజయం ఎక్కడ! ఓ
మరణమా! నీ కాటు వేసే శక్తి ఎక్కడ?"
హోషేయ *13:14*

56 మరణం కాటు వేయగల శక్తిని ధర్మశాస్త్రం నుండి
పొందుతుంది. 57 కాని దేవుడు మన యేసు ప్రభువు
ద్వారా మనకు విజయం యిస్తాడు. కనుక దేవునికి
వందనాలు.
58 కనుక నా ప్రియమైన సోదరులారా! ఏదీ
మిమ్మల్ని కదిలించలేనంత స్థిరంగా నిలబడండి.
ప్రభువుకోసం పడిన మీ శ్రమ వృధాకాదు. ఇది మీకు
తెలుసు. కనుక సదా ప్రభువు సేవలో లీనమై ఉండండి.

Translated by CLCI Bible College - Nidubrolu